
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రికలో పనిచేయడానికి
ఆసక్తి కలవారికి ఆహ్వానము.
వివరాలకు సంప్రదించండి : 7780470374
మహబూబాబాద్ జిల్లాలో ఖాళీలు :

| | | | |
|---|---|---|---|
| కొత్తగూడ | గార్ల / కురవి | దంతాలపల్లి | పెద్దవంగర |
| గంగారం | బయ్యారం | చిన్నగూడూరు | నెల్లికుదురు |
| కేసముద్రం | మరిపెడ | నర్సింహులపేట | ఇనుగుర్తి |


TELTEL/2022/83842
PRABHATA GAMANAM
# ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక
శనివారం 14, మార్చి 2026 | వరంగల్ | సంపుటి :04 | సంచిక :180 | పేజీలు :4 | వెల. 3/-




- ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలుకు నిధుల కొరత..
- తలలు పట్టుకుంటున్న సర్పంచులు, అధికారులు..
- ఎటు సరిపోని 15వ ఆర్థిక సంఘం నిధులు..
- ప్రత్యేక నిధుల విడుదల పైన అస్పష్టత...
- ఉన్న నిధులతోనే కానివ్వాలంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం...
- ఐదు దశల్లో పది రకాల పనులపై ఫోకస్..
- నిధులు లేక విలవిలలాడుతున్న పంచాయతీలు..
- నిధుల కొరతతో అభివృద్ధికి ఆటంకం..

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో ప్రభుత్వం పట్టణాలు గ్రామాల్లో 99 రోజుల కార్యప్రణాళిక ప్రకటించింది. కానీ దీని అమలుకు అవసరమైన నిధులను మాత్రం ప్రభుత్వం కేటాయించలేదు. ఉన్న నిధులతోనే ఏదో విధంగా నెట్టుకురావడానికి అధికారులు నానా తంతాలు పడుతున్నారు. గతంలో ప్రజాపాలన అమలకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. దీంతో కొంతమేరకు అధికారులు పనులు చేపట్టగలిగారు. ప్రజాపాలన పట్టణ ప్రగతి కార్య ప్రణాళిక ఈనెల 6 నుంచి అమలులోకి వచ్చింది. జూన్ 12వ తేదీ వరకు ఐదు దశల్లో అమలవుతుంది.పారిశుద్ధ్యం, మురుగు కాలువల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా తదితర పది ప్రధాన అంశాలను అమలు చేయాలని నిర్ణయించింది. గ్రామపంచాయతీలో పురపాలక సంఘాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమం రూపకల్పన జరిగింది. ఇతర ప్రభుత్వ శాఖల్లో ఈ ప్రణాళిక అమలుకు పెద్దగా నిధులు అవసరం లేదు. అందుబాటులో ఉన్న నిధులతోనే కా ర్యక్రమాన్ని నెట్టుకు రావచ్చు.కానీ గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలు,నగరపాలక సంస్థల విషయంలో అది సాధ్యం కాదు. వీటిలో చేపట్టే ప్రతి పనికి నిధులు అవసరం అవుతాయి.అప్పడే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు సాధ్యమవుతుంది. ప్రభుత్వం పెద్దగా దృష్టి సారించినట్టు లేదు.

—కేసముద్రం, ప్రభాత గమనం

# ప్రజా పాలనకు నిధులేవి..?

## గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు లేవు

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...
- గ్యాస్ సరఫరాలో అసత్య ప్రచారాలను నమ్మవద్దు,
- తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు...
- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్




భద్రకాళి చెరువుకు
## మహర్దశ..

- పూడికతీత పనులకు శ్రీకారం!
- మే 15లోగా పనులు పూర్తి కావాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- రూ. 16.10 కోట్లతో సుందరీకరణ పనులు ప్రారంభం
- పాల్గొన్న మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

— వివరాలు4వ పేజీలో..

## వారం రోజులు వర్షాలు

- ములుగు, భూపాలపల్లి జిల్లాలపై ప్రభావం
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటన



శనివారం
14.03.2026
www.prabhatagamanam.com
PRABHATA GAMANAM ప్రభాత గమనం తెలుగు దినపత్రిక

# ప్రజా పాలనకు నిధులేవి..?

- ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలుకు నిధుల కొరత..
- తలలు పట్టుకుంటున్న సర్పంచులు, అధికారులు..
- ఎటు సరిపోని 15వ ఆర్థిక సంఘం నిధులు..
- ప్రత్యేక నిధుల విడుదల పైన అస్పష్టత...
- ఉన్న నిధులతోనే కానివ్వాలంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం...
- ఐదు దశల్లో పది రకాల పనులపై ఫోకస్..
- నిధులు లేక విలవిలలాడుతున్న పంచాయతీలు..
- నిధుల కొరతతో అభివృద్ధికి ఆటంకం..




మహబూబాబాద్ మార్చి 13(ప్రభాత గమనం): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో ప్రభుత్వం పట్టణాలు గ్రామాల్లో 99 రోజుల కార్యప్రణాళిక ప్రకటించింది. కానీ దీని అమలుకు అవసరమైన నిధులను మాత్రం ప్రభుత్వం కేటాయించలేదు. ఉన్న నిధులతోనే ఏదో విధంగా నెట్టుకురావడానికి అధికారులు నానా తంతాలు పడుతున్నారు. గతంలో ప్రజాపాలన అమలకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. దీంతో కొంతమేరకు అధికారులు పనులు చేపట్టగలిగారు. ప్రజాపాలన పట్టణ ప్రగతి కార్య ప్రణాళిక ఈనెల 6 నుంచి అమలులోకి వచ్చింది. జూన్ 12వ తేదీ వరకు ఐదు దశల్లో అమలవుతుంది.పారిశుద్ధ్యం, మురుగు కాలువల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా తదితర పది ప్రధాన అంశాలను అమలు చేయాలని నిర్ణయించింది. గ్రామపంచాయతీలో పురపాలక సంఘాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమం రూపకల్పన జరిగింది. ఇతర ప్రభుత్వ శాఖల్లో ఈ ప్రణాళిక అమలుకు పెద్దగా నిధులు అవసరం లేదు.  అందుబాటులో ఉన్న నిధులతోనే కార్యక్రమాన్ని నెట్టుకు రావచ్చు.కానీ గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలు,నగరపాలక సంస్థల విషయంలో అది సాధ్యం కాదు. వీటిలో చేపట్టే ప్రతి పనికి నిధులు అవసరం అవుతాయి.అప్పుడే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు సాధ్యమవుతుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్దగా దృష్టి సారించినట్టు లేదు.

### - నిధులపై స్పష్టత ఏది...?

పనుల నిర్వహణకు అవసరమైన నిధుల కేటాయింపు పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో అధికారుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ఎలాంటి నిధులు కేటాయించకుండా ప్రగతి పనులు ఎలా పూర్తి అవుతాయని ప్రశ్నలు తలెత్తుతున్నాయి.  గ్రామాల్లోని చెరువులు కుంటలు ఇతర నీటి వనరుల్లో గుర్రపు డెక్క చెత్తచెదారం పేరు పోయింది. దీన్ని తొలగించాలంటే కాంట్రాక్టుకు పనులు అప్పగించాల్సి ఉంటుంది. ఇందుకు నిధులు అవసరమవుతాయి. పరిశుద్ధ కార్మికులకు జీతాలు, వీధి దీపాల నిర్వహణ, మురుగు కాలువల శుభ్రత వంటి కనీస పనులకు కూడా నిధులు లేక ఇప్పటికే పాలకవర్గాలు ఇబ్బందులు పడుతున్నాయి.

### - కొసమెరుపుగా నిధులు...

ఇటీవల పంచాయతీ ఎన్నికలు జరగడంతో కేంద్రం వద్ద పెండింగ్ ఉన్న నిధుల విడుదలకు మార్గం సుగుమమైంది. ప్రస్తుతం గ్రామపంచాయతీలో పురపాలక సంఘాలకు కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం 2023– 24 బకాయిలను రెండు విడతలుగా చెల్లించింది. కొసమెరుపుగా అందిన ఈ నిధులతో 99 రోజుల ప్రణాళికను ఎలా అమలు చేయాలో తెలియక సర్పంచులు కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. ఇటు మునిసిపల్ చైర్మన్లు కమిషనర్ల పరిస్థితి కూడా ఇంచుమించు అలాగే ఉంది జిపిలో పాట బకాయిలు కొండల పేరుకుపోయి ఉన్నాయి చేసిన పనులకు కాంట్రాక్టర్లకు పెద్ద మొత్తంలో బిల్లులు చెల్లించాల్సి ఉంది ట్రాక్టర్ల వాయిదా బకాయిలు డీజిల్ విద్యుత్ దీపాల కొనుగోలు వంటి చెల్లింపుల కోసం అధికారులపై తీవ్ర ఒత్తిడి ఉంది గత సర్పంచులు సొంతగా ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేశారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వీరికి సుమారు 100 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉంది. అవి చెల్లించకుండా 99 రోజుల ప్రణాళిక అమలులో కొత్త సర్పంచులు ముందుకు వెళ్లేట్టు లేదు.

### - నీరుగారిన సంతోషం...

పంచాయతీ ఎన్నికలు జరగగానే 15వ ఆర్థిక సంఘం నుంచి నిధులు రాగానే కొత్త సర్పంచులు సంబరపడ్డారు. ఈ నిధులతో పంచాయతీ పాలనను గాడిలో పెట్టవచ్చునని,అభివృద్ధి పనులను కొంతమేరకైనా చేపట్టవచ్చునని ఆశించారు. ఇంతలోనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో ప్రభుత్వం 90 రోజుల కార్య ప్రణాళికను ప్రకటించడంతో ఆశలు ఉసురుమన్నాయి. ఈ నిధులను దీనికోసం ఖర్చు చేస్తే ఇక పాత బకాయిలను ఎలా చెల్లించాలని, పాలనాపరమైన రోజు వారి ఖర్చులను ఎలా భరించాలని,కొత్త సర్పంచులు వాపోతున్నారు. పైగా 15వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చిన అరకొరా నిధులు ప్రణాళిక అమలుకు ఏ మూలకు సరిపోవు అంటున్నారు. పది అంశాలకు సంబంధించిన కార్యక్రమాలను 99 రోజులపాటు అమలు చేయడానికి ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకి కనీసం రూ. 10 లక్షల రూపాయలు, పురపాలికలకు రూ. 50 లక్షల రూపాయలు ప్రత్యేకంగా ప్రభుత్వం కేటాయించాల్సి ఉందని అభిప్రాయపడుతున్నారు.

### - ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఇచ్చేనా...?

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు ప్రత్యేక నిధులను విడుదల చేయాలి. లేకపోతే ప్రభుత్వం ఎంచుకున్న లక్ష్యం మధ్యలోనే నీరుగార్చే అవకాశం ఉంది. నిధుల లేమితో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతున్నాయి. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు ప్రత్యేక నిధులు విడుదల చేయాల్సిందేనని ప్రజా ప్రతినిధులు అంటున్నారు. మరి ఆ దిశగా అడుగులు పడతాయా లేదా వేచి చూడాలి...

# వారం రోజులు వర్షాలు

- ములుగు, భూపాలపల్లి జిల్లాలపై ప్రభావం
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటన



ప్రభాత గమనం, హైదరాబాద్ : ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్న తేమ గాలుల వల్ల వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో ఈ నెల 16 నుంచి 23 వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వారంపాటు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ముఖ్యంగా 15, 16వ తేదీల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు తెలిపింది.



# భద్రకాళి చెరువుకు మహర్దశ..

- పూడికతీత పనులకు శ్రీకారం!
- మే 15లోగా పనులు పూర్తి కావాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- రూ. 16.10 కోట్లతో సుందరీకరణ పనులు ప్రారంభం
- పాల్గొన్న మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

ప్రభాత గమనం, వరంగల్: చారిత్రక వరంగల్ నగర మణిహారం భద్రకాళి చెరువు పునరుద్ధరణకు ముహూర్తం ఖరారైంది. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్‌లు సంయుక్తంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

### పర్యాటక కేంద్రంగా భద్రకాళి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, భద్రకాళి ఆలయాన్ని జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో రూ. 9 కోట్లతో చేపట్టిన పూడికతీత పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని, ఇప్పుడు రూ. 16.10 కోట్ల భారీ నిధులతో శాస్త్రీయంగా ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. భక్తుల కోసం ఆలయం నుంచి బండ్ వరకు గ్లాస్ వంతెన ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

### మే 15 డెడ్ లైన్

సుమారు 7 లక్షల క్యూబిక్ మీటర్ల మేర ఉన్న పూడికను మే 15వ తేదీలోగా తొలగించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేసి, చెరువు సామర్థ్యాన్ని పెంచాలన్నారు. దాదాపు 70 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు ఇంత పెద్ద ఎత్తున పునరుద్ధరణ పనులు జరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అమ్మవారి ఆశీస్సులతో మాఢ వీధుల నిర్మాణం, సుందరీకరణ పనులు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, మామిండ్ల రాజు, ఇరిగేషన్ ఎస్ఈ రాంప్రసాద్, ఈఈ కిరణ్ కుమార్, కుడా ఈఈ భీమ్ రావు, డీఈ మధుసూదన్ పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు లేవు

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...
- గ్యాస్ సరఫరాలో అసత్య ప్రచారాలను నమ్మవద్దు,
- తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు...
- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్



మహబూబాబాద్ మార్చి 13(ప్రభాత గమనం):
శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్,అదనపు కలెక్టర్ రెవెన్యూ అనిల్ కుమార్, సివిల్ సప్లై, గ్యాస్ డీలర్స్,విద్యాశాఖ, హాస్పటల్ సంబంధిత అధికారులతో కలిసి గ్యాస్ సరఫరా పై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో మొత్తం (11) ఏజెన్సీల పరిధిలో 2,12131 గ్యాస్ కనెక్షన్లు కలవని, గతవారం రోజుల నుండి పైన తెలిపిన 11 గ్యాస్ ఏజెన్సీల ద్వారా 13985 సిలిండర్ల వినియోగదారులకు పంపిణీ చేయడం జరిగిందని, డిమాండ్ కు అనుగుణంగా సంబంధిత ఏజెన్సీల వద్ద వినియోగదారులకు సరిపడా గ్యాస్ సిలిండర్లు నిల్వలో సిద్ధంగా ఉన్నాయన్నారు. అనవసరంగా ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని, డిమాండ్ కనుగుణంగా గ్యాస్ లభ్యత ఉందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సభ్యులు నిత్యం గ్యాస్ డీలర్ల వద్ద ఉన్న స్టాకును గమనిస్తూ ఉండాలని వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు, విద్యాసంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో కమర్షియల్ సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్యాస్ డెలివరీ చేసే సమయంలో డెలివరీ బాయ్ కి ఓటీపీ చెప్పి సహకరించాలని, వారి విధులకు ఎవరైనా ఆటంకము కలిగించినట్లయితే, అలాంటి వినియోగదరులపైన కూడా చట్టపరముగా చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఎల్పీజీ వినియోగదారులు తప్పనిసరిగా కేవైసీ పూర్తి చేసుకోవాలని, గ్యాస్ ఏజెన్సీల వద్ద, ఆన్లైన్లో కానీ గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్ లేదా యాప్ లో, గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద కేవైసీ పూర్తి చేసుకోవచ్చని సూచించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ మాట్లాడుతూ..జిల్లాలో గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని సోషల్ మీడియా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని ఏట్టి పరిస్థితిలలో అలాంటి వార్తలను నమ్మ వద్దని తెలిపారు.ప్రభుత్వం సూచించిన ప్రకారం 25 రోజుల అనంతరం మాత్రమే గ్యాస్ బుక్ చేసుకోవాలని, గ్యాస్ సరఫరా చేసే వాహనాలను సిబ్బందిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రమేష్, డి.ఎస్.పి తిరుపతి రావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, దేశీ రామ్ నాయక్, వెల్ఫేర్ అధికారిని సబిత, నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.



## కాట్రపల్లి గ్రామ సభకు అధికారుల డుమ్మా..

కేసముద్రం మార్చి 13(ప్రభాత గమనం):
కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభకు అధికారులు డుమ్మా కొట్టారు. కాట్రపల్లి పంచాయతీ పరిధిలో శుక్రవారం ఉదయం గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు గురువారం సాయంత్రం దండోరా వేయించారు. గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న అధికారులు తప్పనిసరి హాజరు కావాల్సి ఉంది. అయితే సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, కార్యదర్శి తప్పా, ఏ ఒక్క అధికారి కూడా హాజరు అవ్వలేదు. గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభకు అధికారులే డుమ్మా కొడితే ఎలా అని సర్పంచ్ సూరయ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై ఎంపీడీవో స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అధికారులెవ్వరూ రాకపోవడంతో ప్రజల నుంచి సర్పంచ్ పిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శాగంటి యాదగిరి, వార్డ్ సభ్యులు జల్లే మహేష్,పుట్ట దర్గమ్మ, బొంత వెంకన్న,జాటోతు నరేష్,కాలేపాక కళమ్మ,కాలేపాక కృష్ణవేణి,కొయ్యల లలిత తదితరులు పాల్గొన్నారు.



దడువాయి సంఘం నూతన కమిటీ ఎన్నిక

## దడువాయి సంఘం నూతన కమిటీ ఎన్నిక

కేసముద్రం మార్చి 13(ప్రభాత గమనం):
కేసముద్రం వ్యవసాయ మార్కెట్ దడువాయి సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సంఘం అధ్యక్షునిగా మోటపోతుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కొడారి నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శిగా ఎర్రంశెట్టి సురేష్, సహాయ కార్యదర్శిగా అల్లి వేణుగోపాల్, కోశాధికారిగా బేతి రాజు, సహాయ కోశాధికారిగా ఎర్రంశెట్టి మనోజ్ కుమార్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎర్రబోతుల యాకస్వామి, మన్నెబోయిన అరుణ్ కుమార్, బానోతు రవీందర్ లను సభ్యులు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మోటపోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ దడువాయిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సంఘం సభ్యుల ఐక్యతతో మార్కెట్ లో పనిచేసే దడువాయిల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టరేట్ లో కలెక్టర్ తనిఖీ

మహబూబాబాద్ మార్చి 13(ప్రభాత గమనం):
శుక్రవారం ఐడిఓసి జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని వివిధ విభాగాలలో కలెక్టర్ స్నేహ శబరిష్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి,ఆన్లైన్ ద్వారా ఫైలింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయలలో పరిశుభ్రత పాటించాలని, పెండింగ్ ఫైల్స్ త్వరగా క్లియరెన్స్ చేయాలని, ప్రజా వాణి, తదితర అంశాలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేదా సంబంధిత విభాగానికి సిఫారసు చేసి పరిష్కార మార్గం చూపెట్టాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్, కార్యాలయ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అనిల్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పవన్ కుమార్, సిబ్బంది ఉన్నారు.



## అర్పనపల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం

సముద్రం మార్చి 13(ప్రభాత గమనం):
కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్నీ శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓజి. గౌతమ్, ప్రధానోపాధ్యాయులుగా ఎండి.మహరున్నిసా, ఉపాధ్యాయులుగా అభిషేక్,చందన,అభి,రిశీత్ కుమార్, జెస్సికా, సరయు, అక్షిత, లాస్య, పృథ్వీరాజ్, రఫీద్ బాబా, విద్యేష్ గౌడ్, హేమంత్,సుచేతన్ వ్యవహరించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఉత్తమభోదన కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.రమాదేవి మాట్లాడుతూ..భవిష్యత్ లో విద్యార్థులు ఉత్తమ ఉపాధ్యాయులుగా మారాలని, బోధన వైపు మక్కువ పెంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్. నర్సింహరాజు, ఎమ్.నరసింహ స్వామి, బి.శ్రీను, యూ.ప్రణయ్ కుమార్, బి.సురేష్ కుమార్, టి.వి.బీజాయ్ లు పాల్గొన్నారు.



# అందరికీ ఆదర్శప్రాయుడు డా.అంబేద్కర్

- చైర్మన్ గంట సంజీవ రెడ్డి
- కాట్రపల్లిలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



కేసముద్రం మార్చి 13(ప్రభాత గమనం): అందరికి ఆదర్శప్రాయుడు డా. అంబేద్కర్ అని మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి కొనియాడారు. కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేసముద్రం మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..కాట్రపల్లి గ్రామంలో ఎన్నో రోజుల నుండి కష్టపడి అంబేద్కర్ విగ్రహ ని ఏర్పాటు చేసుకోవాలని ఆకాంక్షతో ముందుకు వెళుతున్న యువతను ప్రోత్సహిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేసుకొని ఆ మహనీయుడిని నిత్యం స్మరించుకుంటూ భావితరాలకు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా నిలిపేందుకు సంకల్పించి నందుకు కాట్రపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను అభినందించారు.అదేవిధంగా కాట్రపల్లి గ్రామంలో జరుగుతున్న ఈ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం పనులు పూర్తయినంతవరకు నా సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎదురబోయిన సూరయ్య, ఉప సర్పంచ్ చాగంటి యాదగిరి, వార్డు సభ్యులు జల్లె మహేష్ కాలేపాక కృష్ణవేణి పుట్ట ధనమ్మ కొయ్యల లలిత బొంత వెంకన్న జాటోత్ నరేష్ భవాని గడ్డ గ్రామ సర్పంచ్ నూనెవత్ లక్ష్మణ్ కేసముద్రం మండల మున్సిపల్ కౌన్సిలర్ వల్లందాస్ ఉమా రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్,ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు హరినాయక్,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవ రావు,ఎం ఎస్ పి జిల్లా నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన జిల్లా కార్యదర్శి నిరుడు సామేలు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండల కృష్ణమూర్తి,అంబేద్కర్ యువజన సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు వల్లందాస్ రవి, అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, సోమరపు మదర్ , కాట్రపల్లి గ్రామ కాకతీయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లగొప్పుల రాజేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్, దండు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజ్,మాల మహానాడు మండల నాయకులు బెజ్జం ప్రేమ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు జల్లె జాన్సన్, జల్లె ప్రశాంత్,వర్కింగ్ ప్రెసిడెంట్ జల్లె యాకాంబరం, జల్లె రవీందర్, మునిగే చిన్నబాబు, జల్లె కరుణాకర్, జల్లె అనిల్,జల్లె విజేందర్,నందేపాక జంపయ్య,జల్లెసునయ్ తదితరులు పాల్గొన్నారు.



# టెన్త్ విద్యార్థులకు 'వేం చారిటబుల్ ట్రస్ట్' అండ

- విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నుల పంపిణీ
- ఎంఈవో రూపారాణి, సర్పంచ్ తమ్మడపల్లి కుమార్

ఇనుగుర్తి, మార్చి 13, (ప్రభాత గమనం): పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు మానసిక స్థైర్యాన్ని, ప్రోత్సాహాన్ని అందించే ఉద్దేశంతో 'వేం చారిటబుల్ ట్రస్ట్' ముందుకొచ్చింది. ట్రస్ట్ సౌజన్యంతో శుక్రవారం నాడు ఇనుగుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కోమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఈవో రూపారాణి, సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, రావుల మల్లేశం, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, మండల నాయకులు వల్లంల మురళి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇస్లావత్ చందు, నాయకులు గణేష్ పాల్గొన్నారు.

## కల్వల మోడల్ స్కూల్లో

విద్యార్థులు పరీక్షలకు భయపడకుండా కష్టపడి చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం వేం ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్వల మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రావుల మురళి,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,కందిపాటి నాగరాజు,గండి శ్రీను,కొమ్మాల జయేందర్ తదితరులు పాల్గొన్నారు.





# పంచాంగం ఆవిష్కరణ

హైదరాబాద్ మార్చి 13(ప్రభాత గమనం): హైదరాబాద్ లో తెలంగాణా రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం పంచాగాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ మంత్రిప్రగడ హన్మంతరావు శుక్రవారం ఆవిష్కరించారు కార్యక్రమంలో రాష్ట్ర ధూపదీప నైవేద్య సంఘం అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ, రామలింగేశ్వర ప్రధాన కార్యదర్శి మాధవశర్మ రాష్ట్ర కన్వీనర్ అనంతాద్రి దేవాలయ ప్రధాన అర్చకులు గొడవర్తి చక్రధరాచార్యులు గోవింద్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# పండగల విశిష్టతలను భావితరాలకు తెలపాలి

- మాజీ ఎంపీటీసీ రాజు



కేసముద్రం మార్చి 13(ప్రభాత గమనం) : తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన వన దేవతల పండుగల విశిష్టతను భావితరాలకు అందజేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని మాజీ ఎంపీటీసీ రాజు అన్నారు. శుక్రవారం కేసముద్రం మండలం కోరు కొండపల్లి గ్రామంలో జరిగిన ఉప్పలమ్మ పండుగ సందర్భంగా అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలో ఆయన పాల్గొన్నారు. ఉప్పలమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ పండుగలతో పాటు వన దేవతలను కొలిచే పండుగలు పూర్వం నుంచే కొలిచే ఆచారాలు ప్రతీఏటా కొన సాగుతున్నాయన్నారు.సంస్కృతి సంప్రదాయాలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలతో కలిసి సహపంక్తి బోజనం చేశారు...

# బేరువాడలో పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన

కేసముద్రం మార్చి 13(ప్రభాత గమనం): కేసముద్రం మండలం, బేరువాడ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులలో నిగూఢంగా ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని అన్నారు. విద్యార్థులు టీఎల్ఎం, నల్లబల్లను ఉపయోగించి, తోటి విద్యార్థులకు పాఠములు బోధించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని పాఠశాల ప్రధానోపాధ్యా యులు జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా రోహిత్, మండల విద్యాశాఖ అధికారిగా ధరావత్ రజిత, ప్రధాన ఉపాధ్యాయులుగా వాంకుడోత్ హిందూ ఉపాధ్యాయులుగా సంజన, సాగరిక, మహిత, ప్రణీత, లహరి, జాస్మిన్, లాస్య, విక్రమ్, సాయిరాం, అభిరామ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు, వాగ్య, ఫైజుద్దీన్, శ్రీనివాస్, శ్రీలత, రాహుల్ కుమార్, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



Published and Owned by Pitta Sreekanth at .H NO 1-7-883/6/101 VIVEKANANDA COLONY HUNTER ROAD HANUMAKONDA, WARANGAL URBAN, TELANGANA, 506001 Editor. P. Ravichandra